మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 55
పేజీలు : 3

శనివారం 13.09.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు


**- పేలుడు పదార్థాలు ఉన్నాయంటూ మెయిల్.**



**టీ మీడియా, సెప్టెంబరు 12, ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు మరోసారి కలకలం రేపాయి. ఇటీవలే నగరంలోని పలు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఢిల్లీ హైకోర్టుకుబాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పోలీసులు అలర్ట్ అయ్యారు.ఢిల్లీ పోలీసు వర్గాల సమాచారం ప్రకారం.. శుక్రవారం ఉదయం ఢిల్లీ హైకోర్టులో బాంబులు పెట్టినట్లు ఈమెయిల్ వచ్చింది. కోర్టు ప్రాంగణంలో మూడు బాంబులను అమర్చామని, మరికాసేపట్లో అవి పేలుతాయంటూ అందులో బెదిరించారు. మధ్యాహ్నం 2 గంటల్లోపు ఖాళీ చేయాలని సూచించారు. అయితే, పేలుడు పదార్థాలు ఎక్కడెక్కడ పెట్టారన్నది అందులో పేర్కొనలేదు. ఈ బెదిరింపు మెయిల్‌తో పోలీసులు అలర్ట్ అయ్యారు. వెంటనే బాంబ్ స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్‌తోఅక్కడికిచేరుకున్నారు.ముందు జాగ్రత్త చర్యగా కోర్టులోని న్యాయమూర్తులు , న్యాయవాదులు, సిబ్బందిని బయటకు పంపించారు. అనంతరం తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ బెదిరింపులతో కోర్టు కార్యకలాపాలు నిలిచిపోయాయి.

## రియల్ ఎస్టేట్ సంస్థకు

# నీటికుంట



### ఎస్ఈ సంతకం ఫోర్జరీ చేసి ధారాదత్తం చేసిన ఇంజినీర్లు

**టి మీడియా, సెప్టెంబర్ 12,రంగారెడ్డి :** నీటి వనరులను సంరక్షించాల్సిన బాధ్యత మరచిన నీటిపారుదల శాఖ ఇంజినీర్లే ఏకంగా ఓ కుంటను స్థిరాస్తి కంపెనీకి కట్టబెట్టారు. అక్కడ నీటి కుంట ఉన్నా లేనట్లుగా నిర్ధారించి ఓ స్థిరాస్తి కంపెనీకి నిరభ్యంతర పత్రం(ఎన్వోసీ) జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మంకాల్ గ్రామంలో 15 ఎకరాల 13 గుంటలకు నిరభ్యంతర పత్రం కోసం చేసిన దరఖాస్తును చూసిన అధికారులు అక్కడ కేవలం 2.03 ఎకరాలు మాత్రమే ఎఫ్‌టీఎల్(ఫుల్? ట్యాంక్? లెవల్?) పరిధిలోకి వస్తుందని, మిగిలిన దానిలో నిర్మాణానికి ఎలాంటి అభ్యంతరం లేదంటూ ఉత్తర్వులు జారీ చేశారు.2021లోనే దీనికి మొదట నిరభ్యంతర పత్రం జారీ అయింది. అయితే ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈఈ) ఇచ్చిన ఎన్వోసీతో పని కాకపోవడంతో చీఫ్ ఇంజినీర్(సీఈ) మళ్లీ మరో నిరభ్యంతర పత్రం జారీ చేశారు. అయితే ఈ ఎన్వోసీతో తనకు సంబంధం లేదని, ఇది చూసి తాను ఆశ్చర్యానికి గురయ్యానని ఎస్ఈ పేర్కొనడం గమనార్హం. ఈ వ్యవహారాలపై నేరుగా సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదులు అందడంతో కొన్ని నెలల క్రితం ఆయన జోక్యం చేసుకొని అక్కడి చీఫ్ ఇంజినీర్ ధర్మాను సరెండర్ చేయించారు.కొంతకాలం క్రితం స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుతో హైడ్రా విచారణ చేయడంతో అనేక ఆసక్తికర పరిణామాలు వెలుగులోకి వచ్చాయి. అక్కడ 2.03 ఎకరాలు మాత్రమే ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని ఇంజినీర్లు మొదట నిరభ్యంతర పత్రంలో పేర్కొన్నారు. తర్వాత విచారణలో 8.284 ఎకరాలు ఉందని తెలిపారు. ఇప్పుడేమో ఏకంగా అంతకు మించి ఉందంటున్నారు. ఇటీవల సీఎం వద్ద జరిగిన సమావేశంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ దీని గురించి రిపోర్టు ఇవ్వగా, గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం.

**2021లో తొలి ఎన్వోసీ**


రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని మంకాల్ గ్రామంలో సర్వే నంబరు 776లో 14 ఎకరాల 37 గుంటల భూమికి ఓ రియల్ ఎస్టేట్ కంపెనీ 2021 జనవరి 9న అప్లై చేసింది. ఫిబ్రవరిలో రెవెన్యూ, నీటిపారుదల అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి రిపోర్టు ఇచ్చారు. దరఖాస్తు చేసిన భూమిలో కొత్త కుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో కొంత ఎఫెక్ట్?కు గురవుతుందని, 2.01 ఎకరాలు పూర్తిగా ఎఫ్?టీఎల్? పరిధిలోనూ, 23 గుంటలు బఫర్ జోన్‌లోనూ ఉందని, మొత్తమ్మీద 12 ఎకరాల 4 గుంటల భూమికి ఎలాంటి సమస్య లేదని అనుమతి ఇచ్చారు. ఇందులో నీటి వనరు, కాలువ ఏమీ లేదంటూ 2021 మార్చిలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బన్సీలాల్ ఎన్వోసీ పత్రం జారీ చేశారు.

**ఈఈ ఇచ్చిన అనుమతి చెల్లదనడంతో**

ఈఈ ఇచ్చిన ఎన్వోసీతో రియల్ ఎస్టేట్ సంస్థ నిర్మాణానికి అప్లై చేయగా, అది చెల్లదని, చీఫ్ ఇంజినీర్(సీఈ) నుంచి అనుమతి రావాలని అధికారులు పేర్కొన్నట్లు తెలిసింది. దాంతో 2024 జూన్‌లో ఈ అంశానికి మళ్లీ కదలిక వచ్చింది. కొత్తగా దరఖాస్తు చేయకుండా పాత దరఖాస్తు ఆధారంగానే 2024 జూన్ 5న ఎస్ఈ నుంచి సీఈకి ప్రతిపాదన వచ్చినట్లు రిపోర్టులో ఉంది. అయితే ఇందులో మాత్రం మొత్తం భూమి 15 ఎకరాలు 13 గుంటలుగా పేర్కొన్నారు.ఎఫ్‌టీఎల్‌లో 2.03 ఎకరాలు ఉందని, బఫర్‌జోన్, బండ్ బఫర్ పోగా 12 ఎకరాల 32 గుంటలు దరఖాస్తుదారునిదేనని, ఈ భూమికి అనుమతి ఇవ్వొచ్చంటూ 2024 జులై 18న హైదరాబాద్(నీటిపారుదల శాఖ) చీఫ్ ఇంజినీర్ ధర్మా ఎన్వోసీ జారీ చేశారు. ఎస్ఈ ఆ ప్రాంతాన్ని పరిశీలించడంతోపాటు నీటి వనరులకు ఎలాంటి నష్టం కలిగించనని స్టాంపు పేపర్ మీద సాక్ష్యాధారానికి రాయించుకోవాలని పేర్కొన్నారు.

**నోటిఫై చేయలేదు**

డ్రెయిన్‌ను పూడ్చివేయడంతోపాటు కొత్తకుంటలో శరవేగంగా నిర్మాణాలు చేపట్టడంపై స్థానికుల నుంచి ఫిర్యాదు రావడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఈ ప్రాంతంలో పెద్ద చెరువును మాత్రమే నీటిపారుదల శాఖ నోటిఫై చేసిందని, కొత్తకుంటను ఏ అధికారి నోటిఫై చేయలేదని హైడ్రా పరిశీలనలో వెల్లడైంది. అంటే అక్కడ అసలు కుంట లోనట్లే. జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌ల ఆధారంగా పరిశీలిస్తే అక్కడ నిజానికి కుంట ఉన్నట్లు స్పష్టమైంది. వర్షం వచ్చినపుడు నీళ్లు కుంటలోకి పోకుండా నిర్మించిన సీసీ డ్రెయిన్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. ఈ సమయంలోనే రియల్ ఎస్టేట్ సంస్థ తమకు చీఫ్? ఇంజినీర్? జారీ చేసిన నిరంభ్యంతర పత్రాన్ని హైడ్రా దృష్టికి తెచ్చింది.





**ఎలాంటి క్లియరెన్స్ ఇవ్వలేదన్న ఎస్ఈ**

2025 మార్చి 11న హైదరాబాద్ ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ హైదరాఖాన్ హైడ్రా కమిషనర్ రంగనాథ్ లేఖ రాశారు. 2023లో లాంటెక్ కన్సల్టెన్సీ సర్వే ప్రకారం ఎఫ్‌టీఎల్ పరిధి 8.284 ఎకరాలని తెలిపారు. తమ కార్యాలయం కొత్తకుంటకు సంబంధించి ఎలాంటి క్లియరెన్స్ ఇవ్వలేదని స్పష్టంగా పేర్కొన్నారు. 2024 జులై 18న చీఫ్ ఇంజినీర్ జారీ చేసిన మెమో తమ కార్యాలయానికి రాలేదని వెల్లడించారు. 2024 జులై 19న తమ కార్యాలయం ఇచ్చినట్లుగా చెబుతున్న లేఖ తాము ఇవ్వలేదని తెలిపారు. 2021 జనవరిలో దరఖాస్తు చేసి 2024 జులైలో గ్రీన్ సిగ్నల్ పొందడం ఆశ్చర్యానికి గురి చేసిందని విస్మయానికి గురైనట్లు ఎస్ఈ పేర్కొన్నారు.

**అధికారులకు లేఖ రాయడంతో**

హైడ్రా దీనిపై హైదరాబాద్ నీటిపారుదల శాఖ అధికారులకు లేఖ రాయగా వారు పరిశీలించి ఈ ఏడాది ఫిబవరి 21న జవాబిచ్చారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సురేశ్‌బాబు హైడ్రా డిప్యూటీ కలెక్టర్‌కు రాసిన లేఖలో ఇలా పేర్కొన్నారు. లాంటెక్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్‌తో కొత్తకుంట ఫుల్? ట్యాంక్? లెవల్?ను సర్వే చేయించినట్లు తెలిపారు. దానిప్రకారం చెరువు ఎఫ్?టీఎల్? ప్రాంతం 8.284 ఎకరాలు ఉందన్నారు. 2024 జూన్ 19న రెగ్యులర్ చెకింగ్?లో భాగంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించినపుడు పక్కనున్న భూ యజమాని కొత్తకుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో సీసీ డ్రెయిన్ నిర్మాణం చేపట్టినట్లు గుర్తించామన్నారు. వెంటనే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అదే రోజు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఈ లేఖ ప్రకారం 2024 జూన్ 19న పోలీస్? స్టేషన్?లో ఫిర్యాదు చేశామని పేర్కొంటే, ఆ తర్వాత నెల రోజులకు చీఫ్ ఇంజినీర్ ధర్మా అక్కడ నిర్మాణాలు చేపట్టవచ్చని గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం గమనార్హం.

**ఎస్ఈ సంతకం ఫోర్జరీ**

చీఫ్ ఇంజినీర్ ఇచ్చిన మెమో ఎస్ఈ కార్యాలయానికి వెళ్లకుండా మధ్యలో ఓ జూనియర్ ఇంజినీర్ ఎస్ఈ సంతకాన్ని ఫోర్జరీ చేసి రియల్ ఎస్టేట్ సంస్థకు లేఖ జారీ చేసినట్లు తేలిందని తెలిసింది. ఈ వ్యవహారాన్ని నడిపిన జూనియర్ ఇంజినీర్ దాదాపు తొమ్మిది నెలలుగా విధులకు హాజరు కావడం లేదని సమాచారం. మరింత లోతుగా దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవడానికి హైడ్రా సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. తాజా వివరాల ప్రకారం కుంట ఎఫ్‌టీల్ పరిధి పది ఎకరాలకు పైనే ఉన్నట్లు తెలుస్తోంది.

## రూ.1000 కోట్ల అంతిమ

# లబ్ధిదారులెవరు ..?

- హవాలా లావాదేవీలపై ఈడీ ఫోకస్
- బాధితుల నుంచి వాంగ్మూలాల సేకరణ

**టి మీడియా, సెప్టెంబర్ 12,హైదరాబాద్ బ్యూరో :** గొర్రెల పంపిణీ కుంభకోణంలో హవాలా లావాదేవీల లెక్క తేల్చడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దృష్టి సారించింది. ఈ కుంభకోణంలో రూ.1,000 కోట్ల మేర నిధులు పక్కదారి పట్టినట్లు ప్రాథమికంగా ఈడీ అంచనాకు వచ్చింది. ఆ నిధుల అంతిమ లబ్ధిదారులలెవరనేది గుర్తించే పనిలో నిమగ్నం అయింది. తొలుత బాధితుల నుంచి సాక్ష్యాలు సేకరిస్తోంది. ఈ నెల 15న వాంగ్మూలమిచ్చేందుకు రావాలని ఏపీలోని పల్నాడు జిల్లా వీపూర్?కు చెందిన సన్నెబోయిన ఏడుకొండలుకు సమన్లు జారీ చేసింది.మరికొందరు బాధితుల నుంచీ వాంగ్మూలాలను సైతం సేకరించనుంది. తెలంగాణ పశుసంవర్ధక శాఖ అధికారులు, లొలొనా కంపెనీ నిర్వాహకుడు మొహిదుద్దీన్ తమ నుంచి గొర్రెలను సేకరించినప్పటికీ డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారంటూ ఏడుకొండలుతో పాటు మరికొందరు బాధితులు గత ప్రభుత్వ హయాంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. ఫలితం లేకపోవడంతో ప్రభుత్వం మారిన అనంతరం గతేడాది జనవరిలో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.తమను రూ.2.1 కోట్ల మేర మోసగించారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో పశుసంవర్ధక శాఖ అధికారుల లంచాల వ్యవహారం ఇమిడి ఉండటంతో ప్రభుత్వం కేసును ఏసీబీకి అప్పగించింది. సుమారు రూ.700 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు అది ప్రాథమికంగా అంచనా వేసింది.ఆ ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ కొద్దిరోజుల క్రితం హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. అప్పట్లో పశుసంవర్ధకశాఖ మంత్రిగా పని చేసిన తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఓఎస్డీగా వ్యవహరించిన గుండమరాజు కల్యాణ్ ఇంట్లో చేసిన సోదాల్లో కీలక సమాచారాన్ని సేకరించింది. తాజాగా బాధితుల వాంగ్మూలాల సేకరణపై దృష్టి సారించింది.



**మొహిదుద్దీన్ ముఠా కార్యకలాపాలపైనా అంచనా**

గత ప్రభుత్వ హయాంలో కుంభకోణం చోటుచేసుకున్న సమయంలో మొహిదుద్దీన్? ముఠా కీలకంగా వ్యవహరించింది. వాస్తవానికి ఈ పథకంలో దళారుల ప్రవేయం ఉండొద్దనే నిబంధన ఉంది. కానీ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి గొర్రెలను కొనుగోలు చేసి తీసుకురావడంలో ఈ ముఠా ప్రముఖపాత్ర పోషించిందనే చెప్పాలి. అధికారుల కనుసన్నల్లోనే ఇదంతా జరగడంతో ప్రభుత్వంలోని పెద్దల ప్రమేయం ఉందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.దర్యాప్తు ఆరంభమైన వెంటనే మొహిదుద్దీన్ విదేశాలకు పారిపోవడంతో ఏసీబీ అతడిపై లుక్ అవుట్ సర్క్యులర్(ఎల్వోసీ) జారీ చేసింది. మరోవైపు మొహిదుద్దీన్ బినామీల గురించి ఏసీబీ కీలక సమాచారం సేకరించింది. గొర్రెల సరఫరాదారులకు ఇవ్వాల్సిన సొమ్మును తన బినామీల ఖాతాల్లోకి మళ్లించుకున్న తీరు గురించి ఆధారాలు లభ్యం అవుతున్నాయి. బినామీల నుంచీ వాంగ్మూలాలను కూడా సేకరించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా బినామీల వ్యవహారంపై ఈడీ ఆరా తీస్తుండటం ప్రాధాన్యం సంతరించుకొంది.

**ఇదే గొర్రెల కుంభకోణం కేసు**

ఈ గొర్రెల కుంభకోణంలో ముందుగా సుమారు రూ.2 కోట్ల నగదు మళ్లించినట్లు ఫిర్యాదు రావడంతో ఏసీబీ దర్యాప్తు చేసింది. కానీ రూ.700 కోట్ల మేర భారీ కుంభకోణం జరిగినట్లు ఏసీబీ అంచనాకు వచ్చింది. ఈ కేసులో ఇప్పటికే 10 మంది నిందితులను గుర్తించారు. ఆరుగురిని అరెస్టు కూడా చేశారు. లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన గొర్రెలకు కేటాయించిన నిధుల్ని పక్కదారి పట్టించారనే ఆరోపణలతో ముందుగా కేసు నమోదు చేశారు.

## మణిపూర్ సహా ఐదు రాష్ట్రల్లో

# మోదీ పర్యటన




**టీ మీడియా ,సెప్టెంబరు 12 ,న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మణిపూర్సహా ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. మణిపూర్‌తో పాటు మిజోరంఅసోంపశ్చిమబెంగాల్ హార్ లలో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకూ ఆయన పర్యటిస్తారని, రూ.71,800 కోట్ల విలువైన పలు ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని ప్రధానమంత్రి కార్యాలయం శుక్రవారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది.ప్రధాని మిజోరం పర్యటనలో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు ఐజ్వాల్‌లో రూ.9,000 కోట్లు విలువచేసే పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేస్తారు. బహిరంగ సభలో ప్రసంగిస్తారు. మణిపూర్‌లోని చౌరాచాంద్‌పూర్‌లో మధ్యాహ్నం 12.30 గంటలకు రూ.7,300 కోట్లు విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఇంఫాల్‌లో రూ.1.200 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు అసోంలో పర్యటించి గౌహతిలో జరిగే భారతరత్న భూపెన్ హజారికా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. బహిరంగ సభలో పాల్గొంటారు.కాగా, 14వ తేదీ ఆదివారంనాడు అసోంలో పర్యటిస్తారు. రూ.18,530 కోట్లు విలువైన కీలకమైన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 11 గంటలకు దరంగ్ జిల్లాలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.45 గంటలకు గోలఘాట్ వద్ద అసోం బయో-ఇథనాల్ ప్రైవేట్ లిమిటెడ్ రిఫైనరీ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. పాలీప్రొఫైలిన్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తారు.ఈనెల 15వ తేదీన పశ్చిమబెంగాల్‌లో ప్రధాని పర్యటించి ఉదయం 9.30 గంటలకు కోల్‌కతాలో జరిగే 16వ కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్-2025లో పాల్గొంటారు. అనంతరం బిహార్ వెళ్తారు. మధ్యాహ్నం 2.45 గంటలకు పూర్ణియా విమానాశ్రయం కొత్త టెర్మినల్ బిల్డింగ్‌ను ప్రారంభిస్తారు. పూర్ణియాలో రూ.36,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి ప్రసంగిస్తారు. బిహార్‌లో నేషనల్ మఖానా బోర్డును కూడా ప్రధాని ప్రారంభిస్తారు.

## ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

# ప్రమాణస్వీకారం

**- మోదీ, ధన్‌ఖడ్, చంద్రబాబు హాజరు**

**టి మీడియా, సెప్టెంబర్ 12,ఢిల్లీ బ్యూరో:** భారత నూతన ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో శుక్రవారం ఉదయం ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవన్?లో జరిగిన కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాతోపాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. మాజీ ఉప రాష్ట్రపతులు జగ్‌దీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, ఆంధ్రప్రదేశ్? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.అయిదే జగదీప్ ధన్?ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక



మిగతా 4లో..

## సింగరేణిని

# మూసేయాల్సిందే

**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**- కొత్త బ్లాకులను కేటాయించకపోవడం వల్ల ఇబ్బందులు**

**టి మీడియా, సెప్టెంబర్ 12,హైదరాబాద్ బ్యూరో :** సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఇతర ఖనిజాల వైపు కూడా మళ్లుతోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సింగరేణి మారుతోందని ఆయన వివరించారు. ఆ సంస్థ సీఎండీ ఎన్?. బలరాంతో కలిసి సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్?మీట్?లో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాకులు దక్కడం లేదని ఆవేదన చెందారు. సంస్థ కేవలం ఉపాధికే పరిమితం కాకుండా స్థానికులకు ఒక నమ్మకం కలిగిస్తోందని డిప్యూటీ సీఎం వివరించారు.



**కీలక ఖనిజాల వెలికితీతలో అవకాశం కల్పించాలి**

కొత్త బ్లాకులను కేటాయించకపోవడం వల్ల సింగరేణి సంస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కర్ణాటకలో రాగి, బంగారం గనుల తవ్వకాల వేలంలో, రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్‌లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో సింగరేణి పాల్గొన్నదని ఆయన వెల్లడించారు. రాగి, బంగారం మైనింగ్‌ను ఏ సంస్థ చేసినా సింగరేణికి 37.75 శాతం వాటా దక్కుతుందని చెప్పారు. గ్రీన్ ఎనర్జీలో కూడా సింగరేణి సంస్థ ప్రవేశించిందన్నారు. కీలక ఖనిజాల వెలికితీతలో కూడా

మిగతా 4లో..



# పోయిన బంగారం మొత్తం దొరికేసింది

**-చెన్నూరు ఎస్?బీఐ కేసులో పురోగతి**

**టీ మీడియా, సెప్టెంబరు 12,మంచిర్యాల:** జిల్లాలోని చెన్నూరు ఎస్బీఐ-2 బ్రాంచ్?లో జరిగిన నగదు, బంగారు ఆభరణాల చోరీ వ్యవహారం కేసులో పురోగతి లభించింది. అపహరణకు గురైన రూ.12.60 కోట్లు విలువ చేసే 20.487 కిలోల పసిడి ఆభరణా లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను జైపూర్ పోలీస్ స్టేషన్లో మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ వెంకటేశ్వర్లు వెల్లడించారు.

**మంచిర్యాల డీసీపీ భాస్కర్? కథనం ప్రకారం** గత నెల 21వ తేదీన బ్యాంకులో ఆడిట్ సమయంలో నగలు, నగదు నిల్వలో తేడాలు గుర్తించారు. దీనిపై బ్యాంకు రీజినల్ మేనేజర్ నితీశ్ కుమార్ గుప్తా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. క్యాషియర్ నరిగె రవీందర్?ను ప్రధాన నిందితుడిగా గుర్తించి మరో 43 మందిపై కేసును నమోదు చేసి దర్యాప్తు జరిపారు. చోరీ చేసిన ఆభరణాలను మంచిర్యాల, చెన్నూరు పట్టణాల్లోని వివిధ ప్రైవేటు రుణ సంస్థల్లో తాకట్టు పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. వాటి నుంచి గత నెలలో 15.237 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులు నరిగె రవీందర్, కొంగడి బీరేశ్, కోదాటి రాజశేఖర్లను కస్టడీకి తీసుకుని మరింత లోతుగా విచారణ జరపడంతో మరిన్ని విషయాలు తెలిశాయి.

**చోరీ అయిన బంగారు ఆభరణాలు స్వాధీనం :** వారి సమాచారంతో మంచిర్యాల, చెన్నూరుల్లోని ముత్తూట్ ఫైనాన్స్, ముత్తూట్ ఫినా కార్ప్, ముత్తూట్ మనీ, మణప్పురం ఫైనాన్స్ సంస్థల్లో మరిన్ని ఆభరణాలు తాకట్టుపెట్టినట్లుగా పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి 5. 250 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీంతో బ్యాంకులో చోరీ అయిన బంగారు ఆభరణాలు మొత్తం స్వాధీనం చేసుకున్నట్లు అయింది. కాగా స్వాధీనం చేసుకున్నటునంటి బంగారాన్ని సంరక్షణ కోసం అదే బ్యాంకు బ్రాంచిలో భద్రపరిచారు. నిందితులు బంగారం తాకట్టుపెట్టి తీసుకున్న నగదు, బ్యాంకు నుంచి తస్కరించిన నగదు ఏం చేశారనే కోణంలో విచారణ జరుగుతోందని డీఎస్పీ తెలిపారు. బ్యాంకులో తనిఖీ బృందాల పాత్ర, బంగారం తాకట్టుపె ట్టుకున్న ప్రైవేటు సంస్థల ఉద్యోగుల పాత్ర, తదితర అంశాలపై విచారణ జరుపుతున్నా మన్నారు. స్వాధీనం చేసుకున్న బంగారాన్ని కోర్టుకు అప్పగిస్తామని, న్యాయస్థానం ఆదేశా నుసారం బ్యాంకు అధికారులు రుణగ్రహీ తలకు వాటిని అందజేస్తారని వివరించారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు లను డీసీపీ అభినందించారు. ఈ కేసులో ఎవరి పాత్ర ఎంత ఉంది అనే విషయాలపై పూర్తి స్థాయి విచారణ చేయడం జరుగుతుం దని వివరించారు.

# మొక్కజొన్నకు మంచి రోజులు

**- కొనుగోళ్లకు పోటీపడుతున్న ఇథనాల్? పరిశ్రమలు**

**టి మీడియా, సెప్టెంబర్ 12,ఢిల్లీ బ్యూరో:** దేశంలో వరి, గోధుమల తర్వాత మూడో ఆహార పంటగా మొక్కజొన్న సాగులో ఉంది. ఈ పంట జాతీయ ఆహార వినియోగంలో దాదాపు 9 శాతం వాటా కలిగి ఉంది. పంట ఉత్పత్తిలో 80 శాతం వానాకాలం సీజన్?లో, మిగిలిన 20 శాతం యాసంగిలో పండిస్తారు. ఈ పంట దిగుబడులను ఇథనాల్? పరిశ్రమలు పోటీ పడి కొంటున్నాయి. ఫలితంగా విపరీతంగా డిమాండ్ ఏర్పడింది. 2024-2025లో ఇథనాల్? పరిశ్రమలు మొక్కజొన్న ఉత్పత్తిలో దాదాపు 70 శాతం కొనుగోలు చేశాయి. ఇథనాల్? ఉత్పత్తి కోసం మొక్కజొన్న కొనుగోళ్లు మరింత పెరుగుతాయని వ్యవసాయ, పారిశ్రామిక వర్గాలు పేర్కొన్నాయి.

**నాలుగేళ్ల నుంచి అనూహ్య మార్పు :**

నాలుగేళ్లలో మొక్కజొన్నలతో అనూహ్య మార్పులు జరిగాయి. దీనితో బిస్కెట్లు, పాప్?కార్న్?, ఔషధాలు, రొట్టెపిండి, సౌందర్య సాధనాలు, వస్త్ర, ఫిల్మ్?, జిగురు, ఆల్కహాల్?, ప్యాకింగ్?, కాగితం పరిశ్రమల వంటి వాటికి ఇది ముడిసరకుగా ఉపయోగపడుతుంది.
మొక్కజొన్న పశువులు, కోళ్లకు దాణాగా, పశుగ్రాస ఉత్పత్తులకు ముడిసరకుగా ఉంది. దేశంలో 4 సంవత్సరాల నుంచి ఇథనాల్? పరిశ్రమలు రంగంలోకి దిగడంతో పరిస్థితిలో మార్పు వచ్చింది.

**పెట్రోల్?లో 20 శాతం ఇథనాల్? :**

ఇటీవల కేంద్రం ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు పెట్రోల్?లో 20 శాతం ఇథనాల్?ను కలపాలని నిర్ణయించింది. ఇలా చేయడం ద్వారా ఇథనాల్? పరిశ్రమ యాజమాన్యాలు మొక్కజొన్నలను అత్యధికంగా కొనుగోలు చేస్తున్నాయి. నూకలు, చెరకు పిప్పి తదితర ప్రత్యామ్నాయాలు ఉన్నా, మక్కలపైనే దృష్టి నిలిపాయి. 2023-2024లో చెరకు, వరిని అధిగమించి మొక్కజొన్న మొత్తం ఇథనాల్? ఉత్పత్తిలో 42.74 శాతం వాటాను పొందింది. ఇక 2024లో మాత్రం 7.5 మిలియన్? టన్నుల మక్కలను ఇథనాల్? కంపెనీలు కొనుగోలు చేశాయి. ఈ సంవత్సరం మక్కల కొనుగోలు 13.3 చేరనుంది. ఇది మొత్తం ఉత్పత్తిలో 70 శాతం కావడం విశేషం. ఇథనాల్? కంపెనీల పోటీతో మక్కలకు మద్దతు ధర కంటే మరింత ఎక్కువ లభిస్తోంది.

**తెలుగు రాష్ట్రాల్లో ఇలా :** కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2025-26 వానాకాలం సీజన్లో 91.89 లక్షల హెక్టార్లలో మక్కలు వేశారు. గత ఏడాదిలో ఇదే సమయానికి 83.15 లక్షల హెక్టార్లు ఉండగా ఈ సీజన్లో 10.5% పెరిగింది. గత ఐదు సంవత్సరాల్లో సగటుతో పోలిస్తే ఈ ఏడాది పెరుగుదల 16.3% ఎక్కువగా ఉంది. మక్కల ఉత్పత్తిలో కర్ణాటక



అగ్రస్థానంలో ఉండగా తెలంగాణ, ఏపీ 5, 7 స్థానాల్లో ఉన్నాయి.
ఈ ఏడాది వానాకాలం సీజన్?లో తెలంగాణలో 6,27,540 ఎకరాల్లో పంట వేశారు. ఇది సాగు లక్ష్యం కంటే 120 శాతం ఎక్కువగా ఉంది. ఏపీలో 3.58 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న వేశారు. గత ఏడాదితో పోలిస్తే 139 % ఎక్కువగా పంట వేశారు. ఈ రెండు రాష్ట్రాల్లో మక్కల విత్తనోత్పత్తి సైతం పెరిగింది. ఇప్పటికే రైతులతో 60 వేల ఎకరాల్లో విత్తనోత్పత్తికి కంపెనీలు ఒప్పందం చేసుకున్నాయి.

**మరింత ఉత్పత్తి పెరగాల్సిందే**

ఆది నుంచి కోళ్ల దాణాలో 50% వరకు మొక్కజొన్నలను వాడుతున్నారు. ఈ ఇథనాల్? పరిశ్రమల కారణంగా పౌల్ట్రీ, ఇతర పరిశ్రమలకు కొరత ఏర్పడింది. మార్కెట్?లో 30% మాత్రమే మక్కల లభ్యత ఉండటంతో వాటి ధరలు మరింత పెరిగాయి. దీని కారణంగా మొక్కజొన్న సాగును భారీ ఎత్తున పెంచాలని ఆహార, పౌల్ట్రీ పరిశ్రమల నుంచి డిమాండ్? వస్తోంది.

## ప్రభుత్వ వైద్యానికి భయపడి

# పత్తిచేనులో దాకున్న గర్భిణీ..




**టీ మీడియా ,సెప్టెంబరు 12 ,ఆదిలాబాద్:** ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తుంటాయి. కోట్ల రూపాయలు వెచ్చించి నూతన భవనాలు, వైద్య సిబ్బంది, ఔషధాలు వంటివి సమకూర్చుతుంటాయి. ఇలా ఎన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా ఇప్పటికీ కొంతమంది పూర్తిగా ప్రభుత్వ ఆసుపత్రులను నమ్మడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అంటేనే ఒణికిపోతుంటారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి చోటు చేసుకుంది. ప్రభుత్వ వైద్యం మీద ఉన్న తన అభిప్రాయాన్ని ఓ గర్భిణీ బాహాటంగా బయటపెట్టింది. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా దహిగూడలో జరిగింది.
ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేందుకు ఆదిలాబాద్ జిల్లా దహిగూడలోని ఓ ఆదివాసీ గర్భిణీ నిరాకరించింది. వైద్య సిబ్బంది రావడంతో భయంతో పత్తి చేనులో దాక్కుంది. ఆమెను ప్రసవం కోసం రిమ్స్ ఆసుపత్రికి తరలించేందుకు అంకోలి పీహెచ్సీ వైద్యులు, సిబ్బంది దహిగూడ గ్రామానికి వెళ్లారు. అక్కడికి వెళ్లేసరికి గర్భిణీ ఇంట్లో లేదని కుటుంబసభ్యులు తెలిపారు. ఎక్కడికి వెళ్లిందో కుటుంబ సభ్యులకూ తెలియకపోవడంతో.. అందరూ గాలింపు చర్యలు చేపట్టారు. కానీ ఆమె జాడ ఇంటి చుట్టుపక్కల ఎక్కడా లభ్యం కాలేదు.వైద్యసిబ్బంది వస్తున్నారన్న సమాచారాన్ని తెలుసుకున్న గర్భిణీ భయంతో ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు సిబ్బంది తెలుసుకున్నారు. ఇంటి నుంచి వెళ్లి గ్రామ సమీపంలో ఉన్న పత్తిచేనులో తలదాచుకున్నట్లు చెప్పారు. వెంటనే పంటచేనులో కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు గంటసేపు వెతకగా పత్తిచేనులో కుమారునితోపాటు మొక్కల మధ్య దాక్కొని ఉన్న గర్భిణీని గుర్తించామని పేర్కొన్నారు. తమతోపాటు ఆసుపత్రికి రావాలని కోరగా.. మహిళ నిరాకరించిందని ఆ తర్వాత కౌన్సిలింగ్ ఇచ్చినట్లు వివరించారు. అప్పటికే ఆమెకు పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్లో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించామని వెల్లడించారు. తరలించిన గంటలోపే ఆరోగ్యవంతమైన పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

# కుల ధ్రువీకరణ క్షణాల్లో పొందొచ్చు

**-మీ సేవ' కేంద్రాల్లో నూతన ప్రక్రియ**

**టి మీడియా, సెప్టెంబర్ 12,హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేసే ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీ సేవ' కేంద్రాల్లో నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ కొత్త విధానంతో బీసీ, ఎస్టీ, ఎస్సీ వర్గాలకు చెందిన పౌరులు ఇకపై మీ సేవాల సెంటర్ల నుంచి నేరుగా కుల ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చు. ఇంతకు ముందు మనకు క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలంటే దరఖాస్తు చేసుకున్నప్పుడల్లా.. ఎమ్మార్వో ఆమోదం పొందిన తర్వాతనే తీసుకోవాల్సి వచ్చింది. కొన్ని సార్లు వాళ్లు అందుబాటులో లేక పోతే.. ఈ సర్టిఫికెట్ పొందేందుకు వారం, రెండు వారాల సమయం కూడా పట్టేది.దీంతో ఈ జాప్యంపై దృష్టి సారించిన ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలతో మీ సేవ విభాగం, సీసీఎల్ఏ, బీసీ సంక్షేమ, ఎస్సీ సంక్షేమ, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారులు,




తహసీల్దార్లతో సమావేశాలు నిర్వహించి ఈ కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చాయి. గత 15 రోజుల నుంచి ఈ విధానం మీ సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. ఈ తాజా మార్పుల తర్వాత ఇప్పటికే 17,571 మంది వరకు ఈ సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

# సర్కార్ నడుపుతున్నారా

- సర్కస్ నడుపుతున్నారా
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్



**టి మీడియా, సెప్టెంబర్ 12,హైదరాబాద్ బ్యూరో** బీకాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రేవంత్ సర్కార్ పరిపాలనను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. యాకుత్‌పురాలో మ్యాన్‌హోల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.అసలు రేవంత్ రెడ్డి సర్కార్ నడుపుతున్నారార్కస్ నడుపుతున్నారాఅని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల నగరంలో నిన్న ఒక చిన్నారి తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో పడిపోయిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అదృష్టవశాత్తూ పాప ప్రాణాలు దక్కాయి. లేదంటే ఆమె కుటుంబానికి పుట్టెడు శోకం కలిగి ఉండేదన్నారు.అయితే చేసిన తప్పును దిద్దుకోవాల్సిన మున్సిపల్ శాఖలోని మూడు విభాగాలేమో ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. తప్పు హైడ్రాది అని జీహెచ్ఎంసీ ప్రకటిస్తేతప్పు మాది కాదు జలమండలిది అని హైడ్రా చేతులు దులుపుకుంది. ఆ వెంటనే అసలు మాకేం సంబంధం లేదని జలమండలి చేతులెత్తేసింది అని కేటీఆర్ తెలిపారు.మున్సిపల్ శాఖను కేవలం కాసుల వేటకు వాడుకోవడంలో రేవంత్ బిజీగా ఉంటే, ఆయన శాఖలోని విభాగాలేమోసమన్వయలేమితో నగరవాసులకు ప్రత్యక్ష నరకం చూపిస్తున్నాయి అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హిజ్రాను ప్రేమించి..


- పెళ్లి చేసుకున్న యువకుడు



**టి మీడియా, సెప్టెంబర్ 12, తమిళనాడు :** సేలం జిల్లాలోని తారమంగళం5 సమీపంలోని ఓమలూర్‌కు చెందిన శరవణ కుమార్(32) స్థానికంగా ఉన్న ఓ వస్త్ర తయారీ సంస్థలో పని చేస్తున్నాడు. అదే సంస్థలో సరోవ(30) అనే హిజ్రా పని చేస్తుంది. ఆమెపై కుమార్ మనసు పారేసుకున్నాడు. ప్రేమిస్తున్నానని చెప్పడంతో హిజ్రా కూడా అతని ప్రేమను అంగీకరించింది. ఆ తర్వాత పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో పెద్దల అంగీకారంతో ఈరోడ్ జిల్లాలోని గోపిచెట్టిపాలయంలోని పెరియర్ కల్యాణ6 మండపంలో వివాహం చేసుకున్నారు. వీరి ప్రేమ వివాహానికి ద్రావిడ కళగం జిల్లా అధ్యక్షుడు న్యాయవాది మునియప్పన్ నేతృత్వం వహించారు. కుమార్, సరోవ ప్రేమ పెళ్లి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వీరికి పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## అనారోగ్యంతో యువకుడు ఆత్మహత్య

**టీ మీడియా, సెప్టెంబర్12,వెల్గటూర్:** మండలం ముత్తునూర్ గ్రామానికి చెందిన సంఘ శరత్ కుమార్ తండ్రి చంద్రయ్య 23,కులం పెరుకఅనారోగ్యంతో ఆత్మహత్యచేసుకున్నాడు.ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం శరత్ కుమార్ డిగ్రీ మధ్యలో మానేసి గత సంవత్సరం హార్వెస్టార్ కొనుగోలు చేసి నడుపుకుంటు జీవించేవాడు అని మృతునికి గత సంవత్సర కాలం నుండి ఛాతి నొప్పితో బాధపడుతూ ఉండేవాడు అని ఎన్ని మందులు వాడుతున్న నొప్పి తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోని రేకుల పైపుకి చీరతో ఉరి వేసుకొని చనిపోయాడు అని మృతుడు తల్లిసంఘ రాజేశ్వరి పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకొని పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమసాగర్ తెలిపారు



## శభాష్ టేకుమట్ల పోలీసులు

**-వరదలో ప్రాణరక్షణ**



**టి మీడియా,సెప్టెంబర్ 12, టేకుమట్ల క్రైమ్:** భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో మానేరు వాగులో ఇసుక నింపడానికి వెళ్లిన ఏడుగురు కూలీలు మరియు తొమ్మిది ట్రాక్టర్లు శుక్రవారం ఉదయం అకస్మాత్తుగా వచ్చిన వరదలో చిక్కుకుపోయారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే టేకుమట్ల పోలీసులు అప్రమత్తమై గ్రామస్తుల సహాయంతో రక్షణ చర్యలు ప్రారంభించారు.వరద ఉధృతి పెరుగుతున్నా ప్రాణాలకు తెగించి తాడుల సహాయంతో కూలీలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.ఈ రిస్క్యూ ఆపరేషన్‌లో అత్యంత ధైర్యంగా వ్యవహరించిన పీసీ మహేందర్, హెచ్‌సీ సతీష్ లను భూపాలపల్లి అదనపు కలెక్టర్ పీ.అశోక్ కుమార్,ఆర్డీవో ఆర్. రవి, చిట్యాల సీఐ డి.మల్లేశ్ శాలువాతో సత్కరించి అభినందించారు.జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేశ్, ఎస్ఐలు సుధాకర్, శ్రవణ్, సిబ్బంది హెచ్‌సీ రమేష్, పీసీ సందీప్ తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేపట్టారు.వరదలో నుండి బయటపడిన బాధితులు,గర్మిళ్లపల్లి గ్రామస్తులు పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## మంచినీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే



**టీ మీడియా, సెప్టెంబరు 12 పెబ్బేరు :** శుక్రవారంబున్యాదిపురం గ్రామంలో మంచినీటి సమస్య పై స్పందించిన ఎమ్మెల్యే మెగారెడ్డి బునియాదిపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల మోటార్ చెడిపోవడంతో బీసీ కాలనీలో మంచినీటి సమస్య ఏర్పడగా ఇట్టి సమస్యపై బునియాధిపురం కాంగ్రెస్ నాయకులు ఎంపీడీవో రోజా దృష్టికి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కొత్త మోటారును మరియు స్టార్టర్ ను ఇప్పించి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు అట్టి కొత్త మోటారును గ్రామ కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి ఫిట్ చేయించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరి నరేందర్ వనం మల్లేష్ యాదవ్ శ్యాంసుందర్ గుడిసె మహేష్ రామకృష్ణ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్‌కే ఎఫ్ఐఆర్ కాపీ




**టి మీడియా, సెప్టెంబర్ 12,హైదరాబాద్:** మీరు ఏదైనా సమస్యపై ఫిర్యాదు చేశారా..ఆ ఫిర్యాదుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ కోసం ఠాణా చుట్టూ తిరుగుతున్నారా..ఇక నుంచి మీరు అలా పోలీసు స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మీ ఫిర్యాదుకి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ నేరుగా ఫిర్యాదుదారుల వాట్సాప్‌కే పంపించాలని సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వినూత్న నిర్ణయం తీసుకున్నారు. రెండు నెలల క్రితమే 60ఏళ్లు దాటిన వృద్ధులకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీలను నేరుగా వారి ఇంటికి వెళ్లి అందించేలా చర్యలు తీసుకున్న సీపీ తాజాగా సాధారణ ప్రజానీకానికి సైతం వాట్సాప్ ద్వారా ఎఫ్ఐఆర్ కాపీని పంపించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దీని వల్ల ఇక నుంచి ఫిర్యాదు దారులు ఎఫ్ఆర్ కాపీ కోసం స్టేషన్ల చుట్టూ తిరగడం, సంబంధిత అధికారులను వేడుకోవాల్సిన అవసరం లేదు. వృద్ధులకు ఇంటివద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ కాపీని అందచేసే కార్యక్రమం సత్ఫలితాలివ్వడంతో సాధారణ ప్రజానీకానికి సైతం ఎఫ్ఐఆర్ కాపీని అందుకోవడం మరింత సరళతరం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ విధానం అమలు చేయాల్సిందిగా కమిషనరేట్ పరిధిలోని అన్ని ఠాణాల అధికారులకు ఆదేశాలు జారీచేశామని, త్వరలోనే ఈ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు

# సేవ్ ఆర్టీసీపేరుతో వినూత్న కార్యక్రమం

**-కండక్టర్లు జేబులకు బ్యాడ్జీలు**




**టి మీడియా, సెప్టెంబర్ 12,కొల్లాపూర్:** ఆర్టీసీని పరిరక్షించుకునేందుకు కార్మికులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేయాలని, విద్యుత్ బస్సులను ఆర్టీసీ నిర్వహించేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం ఇవ్వాలని, విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఆర్టీసీ ఆస్తులను ప్రవేటు సంస్థలకు అప్పజెప్పేందుకు సబ్సిడీ ఇవ్వడానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం కొల్లాపూర్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు తమ జేబులకు సేవ్ ఆర్టీసీ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. సిబ్బంది ధరించిన బ్యాడ్జిలలో..
1. విద్యుత్ బస్సులలో మార్పులు చేయాలి, జీసీసీ మోడదల్‌ను రద్దు చేయాలి. 2. విద్యుత్ బస్సులను ఆర్టీసీయే కొని నిర్వహించేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వాలు ఇవ్వాలి. 3. ఆర్టీసీ గ్యారేజ్‌లను అభివృద్ధి చేయాలి, అవసరమైన శిక్షణ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలి. 4. బస్సుల నిర్వహణలో ఆదాయానికి, ఖర్చుకు మధ్య వస్తున్న తేడాను ప్రభుత్వాలే భరించాలి. 5. ఆర్టీసీని ప్రజా రవాణా సంస్థగా చూడాలి. 6. ప్రజల అవసరాల మేరకు బస్సులను సమకూర్చాలి. 7. అవసరమైన అన్ని పోస్టులలో రిక్రూట్‌మెంట్ జరపాలి, కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి అన్ని పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి. 8. అన్ని కేటగిరీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. వేతన ఒప్పందాలను వెంటనే చేసి ఏరియర్స్‌తో సహా వెంటనే చెల్లించాలి. 9. ఆర్టీసీ ఆస్తుల నగదీకరణ నిలిపివేసి వాటిని సంస్థం అభివృద్ధికి ఉపయోగించాలి. 10. సామాజిక భద్రత పథకాలైన పీఎఫ్, ఎస్ఆర్బీఎస్, ఎస్‌బీటీ, సీసీఎస్‌లకు నిధులు ఇవ్వాలి అనే డిమాండ్లను పేర్కొన్నారు.

బ్యాడ్జీలు, వాటిలో ఉన్న అంశాలపై ప్రయాణికులు ఆరా తీస్తున్నారు. దీంతో ఆర్టీసీ పరిరక్షణలో ప్రయాణికులను సైతం భాగస్వామ్యం చేసే కార్యక్రమాన్ని చేసినట్లయింది. కొల్లాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ కార్మికులే కాక రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సేవ్ ఆర్టీసీ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైనట్లు వారు తెలిపారు. ఆర్టీసీని ప్రజా రవాణా సంస్థగా ప్రభుత్వం చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ వారికి సబ్సిడీ ఇస్తూ విద్యుత్ బస్సులను కొనుగోలు చేసేందుకు ప్రోత్సహించడం సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణ ఆర్టీసీలో ఇప్పటివరకు 575 విద్యుత్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ బస్సులు మారుమూల గ్రామాలకు సైతం నడుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రైవేటు బస్సులు ఆదాయం వచ్చే మార్గాలలో మాత్రమే నడుపుతారని వారు వివరించారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం ప్రయాణికులు సైతం ముందుకు రావాలన్నారు. అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం ఆర్టీసీని కూడా నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తోందని, ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని ప్రయాణికులు ప్రభుత్వ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నిండు కుండలా జంట జలాశయాలు.

**- గేట్లు ఎత్తివేత**



**టీ మీడియా, సెప్టెంబరు 12, హైదరాబాద్ :** కుండపోత వర్షాలకు జంట జలాశయాలు నిండు కుండలా మారాయి. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో గేట్లు ఎత్తేశారు. ఉస్మాన్ సాగర్ 4 గేట్లు 3 ఫీట్ల మేర, హిమాయత్ సాగర్ 3 గేట్లు 4 ఫీట్ల మేర ఎత్తి వరద నీటిని మూసీలోకి వదిలారు అధికారులు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు.ఉస్మాన్ సాగర్ పూర్తి నీటిమట్టం 1790 ఫీట్లు కాగా, ప్రస్తుతం 1789.50 ఫీట్లకు వరద నీరు చేరుకుంది. హిమాయత్ సాగర్ పూర్తి నీటిమట్టం 1763.50 ఫీట్లు కాగా, ప్రస్తుతం 1763.20 ఫీట్లకు వరద నీరు చేరుకుంది. నిన్న మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల జంట జలాశయాలకు ఇంకా వరద నీరు పోటెత్తే అవకాశం ఉంది.

# తెలంగాణకు భారీ వర్ష సూచన

**- పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ**

**టి మీడియా, సెప్టెంబర్ 12,హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. గురువారం కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షానికి చెరువులు, సరస్సులు, కుంటలు నిండి కుండలా మారాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్? వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే వీలుందని వివరించింది. మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది.



**ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ**

శుక్రవారం ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వివరించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని తెలిపింది.

**విద్యార్థినులను ఇళ్లకు పంపిన స్కూల్ సిబ్బంది**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డివిజన్?లో భారీ వర్షం కురిసింది. సైదాపూర్ మండలంలో చెరువులు, కుంటలు నిండిపోయి అలుగు పారుతున్నాయి. ఆదర్శ వసతి గృహ పాఠశాలలోకి భారీగా నీరు చేరింది. విద్యార్థినులు అందులోనే చిక్కిపోయారు. ఉపాధ్యాయుల సహాయం చేసి వారిని బయటకు తీసుకొచ్చారు. తల్లితండ్రుల సహాయంతో వారిని ఇళ్లకు పంపించారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో 19 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. హుజూరాబాద్?లోని చిలుక వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. హుజూరాబాద్?లోని కొన్ని ప్రాంతాలకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. హుజూరాబాద్?లోని బుడగజంగాల కాలనీలోకి భారీగా వర్షపు నీరు చేరింది. కొన్ని ఇళు ్ల పాక్షికంగా దెబ్బతిన్నాయి.

**వాగు దాటుతుండగా**

రాష్ట్రంలో పలు చోట్ల గురువారం(రాత్రి) కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ తాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గ్రామానికి చెందిన రాకేశ్ అనే వ్యక్తి వాగు దాటుతుండగా వాహనంతో పాటు వాగులో చిక్కుకున్నాడు. మూడో పిల్లర్ వరకు కొట్టుకుపోయి అక్కడ పిల్లర్ పట్టుకొని అరుపులు వేశాడు. దీంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకుని సిబ్బంది, స్థానికుల సాయంతో బయటకు తీశారు.

**నిలిచిపోయిన రాకపోకలు**

భువనగిరి - చిట్యాల ప్రధాన రహదారిపై నాగిరెడ్డి పల్లి వద్ద లోలెవల్ వంతెనపై వరద ఉధృతంగా ప్రవహిస్తుంది. లోలెవల్ బ్రిడ్జికి ఇరు వైపులా పోలీసులు భారీ కేడ్?లు ఏర్పాట్లు చేసి రాత్రి నుంచి వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. కొందరు వాహన దారులు రహదారి పైనే నిద్రించారు. మెదక్ జిల్లా హవేలిఘనపూర్ వద్ద తిమ్మాయిపల్లి, చౌట్లపల్లి వెళ్లే దారిలో గున్నాల వాగు ప్రవహిస్తోంది. దీంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పంట పొలాలు నీటమునిగాయి.

# ఆటో డ్రైవర్ల బ్రతుకులు అయోమయం

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**టీ మీడియా, సెప్టెంబర్ 12, మేడ్చల్:** కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తిగా అయోమయంగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అనుబంధ సంస్థ బిఆర్టియు మల్లికార్జున ఆటో అసోసియేషన్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. అనంతరం గుమ్మడిదల ప్రధాన వీధుల గుండా ఆటో ర్యాలీ నిర్వహించగా, ఆటో యజమానులు, డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తిగా అయోమయంగా మారిందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడంతో పాటు ఆటో డ్రైవర్లకు నెలకు 12 వేల రూపాయలు జీతం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినా,



నేటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కూలీలు, కార్మికులు, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, డ్రైవర్లు సంఘటితంగా ముందడుగు వేస్తేనే ప్రభుత్వాలు పట్టించుకుంటాయని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే ఆటో డ్రైవర్లందరికీ బీమా సౌకర్యం కల్పించేందుకు బీఆర్ఎస్ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, వేణు, నాయకులు దేవేందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, తుపాకుల రాజు, వెంకట్రాంరెడ్డి, సత్యనారాయణ, రుక్మారెడ్డి, ఆంజనేయులు, గోపాల్, మురళి, ప్రకాష్, గణేష్, చక్రపాణి, రమేష్, ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి వీర, అశ్వక్ ఖాన్, వెంకటేష్, శ్రీకాంత్ లక్ష్మీపతి, శివ, రమేష్, దయానంద్, స్థానిక నాయకులు, ఆటో యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



## మంత్రికి పాలాభిషేకం

**టీ మీడియా, సెప్టెంబర్ 12 ,ఆత్మకూరు :** మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి (పశుసంవర్ధక, మత్స్యశాఖ, క్రీడలు, యువజన శాఖ) కృషి వల్ల ఆత్మకూరు పట్టణ కేంద్రం మీదుగా జూరాల గ్రామం దగ్గర కొత్తగా బ్రిడ్జి నిర్మాణానికి 121 కోట్లు రూపాయలు మంజూరు చేశారు. మంత్రివర్యులకు కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రహమతుల్లా, టీపీసీసీ ప్రెసిడెంట్ నాగరాజు గౌడ్, మండల పార్టీ ప్రెసిడెంట్ పరమేష్, పట్టణ పార్టీ ప్రెసిడెంట్ నల్గొండ శీను, బంగారు భాస్కర్, అక్షర నాగేష్, వాకిటి రవి బుచ్చన్న, రఫీ కృష్ణ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ పెద్దలు హాజరు అయ్యారు.



## జ్ఞానాన్ని పంచే నిజమైన దైవం ఉపాధ్యాయులు

**-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**టీ మీడియా, సెప్టెంబర్ 12, మేడ్చల్:** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లి లోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు జీవాన్ని ఇచ్చే దైవం తల్లిదండ్రులైతే,జ్ఞానాన్ని పంచే దైవం ఉపాధ్యాయులని అన్నారు. అనంతరం విద్యాబోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మండల విద్యాధికారులు, జెమిని కుమారి, క్రిష్ణ, రామకృష్ణ, పీఆర్టీయూ, టీఎస్టీయూ, ఎస్టీయూ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యేని ఆహ్వానించిన చర్చి సభ్యులు

**టీ మీడియా, సెప్టెంబర్ 12, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 131 కుత్బుల్లాపూర్ డివిజన్, పద్మనగర్ ఫేస్-2 సెయింట్ మేరీ సిరో-మలబార్ కాథలిక్ చర్చి సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన నిర్వహించే సెయింట్ మేరీ జననోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమలో బ్లాక్ ఎ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్, పులి సందీప్ గౌడ్, ఫాదర్ మణు, మిస్టర్ లేజీ, మిస్టర్ జర్జ్, మిస్టర్ జోమీ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిని మూసేయాల్సిందే

కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలని కోరారు. కీలక ఖనిజాల తవ్వకాల కోసం సింగరేణి గ్లోబల్ అనే పేరుతో వెళ్తుందని స్పష్టం చేశారు.

**అలా అయితే మూసేయాల్సిన పరిస్థితి వస్తుంది**

దేశంలో జరుగుతున్న బొగ్గు గనుల వేలంలో కొన్నాళ్లుగా సింగరేణి పాల్గొనటం లేదని భట్టి విక్రమార్క తెలిపారు. ఎందుకు పాల్గొనటం లేదో తాము పరిశీలించామని, వేలం ద్వారా పొందే రాయల్టీ ఆ రాష్ట్రాలకే చెందుతుందన్నారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయన్నారు. కొత్త బ్లాక్‌లు రాకుంటే సింగరేణి మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. సింగరేణికి కొత్త బ్లాక్‌లు రాకపోవడంతో ఆ సంస్థతో పాటు రాష్ట్రానికి నష్టమని వివరించారు. దేశంలో కొత్తగా 109 బొగ్గు గనులను ప్రభుత్వరంగ సంస్థలు దక్కించుకున్నాయన్న ఆయన, ఇతర రాష్ట్రాల్లోని సంస్థలు కొత్త గనులు దక్కించుకుంటే రాష్ట్రంలో ఉన్నవే మూతపడే పరిస్థితి వచ్చిందన్నారు. సింగరేణి సంస్థ కొత్త గనుల వేలంలో పాల్గొనకుండా ఎందుకు చేశారో తెలియదన్నారు. ఇకపై గనులకు ఎక్కడ వేలం జరిగినా సింగరేణి సంస్థ పాల్గొంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.


## యూరియా అందించడంలో... ప్రభుత్వం విఫలం

**-రైతులకు మద్దతు తెలిపిన బీజేపీ నాయకులు**



**టీ మీడియా,సెప్టెంబర్12, ఎండపల్లి:** యూరియా సకాలంలో అందడం లేదని రోడ్డు ఎక్కిన రైతులు. రాజారాంపల్లి రహదారి పై శుక్రవారం రైతులు యూరియా కొరత తీర్చాలని రోడ్డు పై బైటయించారు.రైతులకు మద్దతుగా బీజేపీ మండల అధ్యక్షులు రావు హన్మాంతరావు,రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబెర్ కొమ్ము రాంబాబు రాజారాంపల్లి రాజీవ్ రహదారిపై రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రావు హన్మాంతరావు,రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబర్ కొమ్ము రాంబాబు మాట్లాడుతూ. రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభత్వం విఫలమైందని గత మూడు నెలలుగా రైతులు యూరియా గురించి నాన తంటాలు పడుతున్నారు భాజపా నాయకులు రాస్తారోకో నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు ఉమ్మడి మండలం ఎస్సై ఉమాసాగర్ సంఘటన స్థలానికి చేరుకొని రాస్తారోకో విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొమ్ము రాంబాబు మండల అధ్యక్షులు రావు హన్మంత రావు ఉపాధ్యక్షుడు గొపినేని గంగచలం,ప్రదాన కార్యదర్శులు రవి,కార్మిక శాఖ అద్యక్షుడు సిగిరి ఆనంద్,కిషాన్ మోర్చా అద్యక్షుడు జిట్టవేని రమేష్,కిషాన్ మోర్చా ప్రదాన కార్యదర్శి జెల్ల శ్రీనివాస్,బిజెవైఎం అద్యక్షుడు జక్కుల సాగర్,మామిడిపెల్లి రమేష్,కిరణ్,ప్రశాంత్ నారాయణ,నాగరాజు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లోకి చేరిన కాంగ్రెస్ నాయకులు



**టీ మీడియా,సెప్టెంబర్ 12,ఎండపల్లి :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి మోసం చేసిందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయ్యిందని, కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో మనుగడ లేదని,ప్రజలు బిఆర్ఎస్ పార్టీ పై మొగ్గు చూపుతున్నారుఅనికాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలునమ్మే పరిస్థితి లేదని శుక్రవారం కరీంనగర్ లోని బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కొత్తపేట గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గుర్రాల రాజేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాతరి మురళీ,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లోచేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ. ధర్మపురి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని గెలిపించి మోసపోయారని అభివృద్ధి పనులు నత్తనడక నడుస్తున్నాయని ఇందిరమ్మ ఇండ్లు నిజమైన అర్హులకు ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు వారికి అనుకూలమైన వ్యక్తులకు ఇస్తున్నారు అని అసలైన అర్హులకు ఇవ్వడం లేదని ఎన్నికలల్లో ఇచ్చిన హామీలు ఎ ఒక్కటి కూడ నెరవేర్చకుండా మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారు అని మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం వస్తుంది అనిఅన్నారు. ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడుసింహాచలం జగన్, ఏలేటి క్రిష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి గాజుల మల్లేశం,రామడుగు రాజేష్,చంటి,రాజేశం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా యుజ్డ్ కార్స్ - ఎక్స్చేంజి మేళ

**ప్రారంభించిన కొలన్ రాజశేఖర్ రెడ్డి**



**టీ మీడియా, సెప్టెంబర్ 12, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ మెయిన్ రోడ్డులో హర్ష టొయోట వారు నూతనంగా ఏర్పాటు చేసిన మెగా యుజ్డ్ కార్స్ - ఎక్స్చేంజి మేళ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం

అనివార్యమైంది. సీపీ రాధాకృష్ణన్‌ను ఎన్డీఏ కూటమి రంగంలోకి దింపగా, ప్రతిపక్ష ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పోటీ చేశారు. ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో సీపీ రాధాకృష్ణన్ తన ప్రత్యర్థిపై 152 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ముందుకు నుంచి ఉన్న అంచనాల తగ్గట్లు ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడు ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఇప్పుడు రాధాకృష్ణన్?తో ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేయించారు. అయితే రాజీనామా చేసిన తర్వాత ధన్?ఖడ్ బహిరంగ కార్యక్రమంలో కనపడడం నేడే తొలిసారి.


### సీపీ రాధాకృష్ణన్ ఎవరు?

సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్ను స్వామి రాధాకృష్ణన్. 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో ఆయన జన్మించారు. తమిళనాడు నుంచి ఉప రాష్ట్రపతి పీఠం అధిష్ఠించనున్న మూడో వ్యక్తిగా రాధాకృష్ణన్ గుర్తింపు పొందారు. కమలం పార్టీకి కొరుకుడు పడని రాష్ట్రాల్లోనూ విజయాలు సాధించిన చరిత్ర ఆయనకు ఉంది. పార్టీకి అత్యంత విధేయుడిగా పేరుంది. రాధాకృష్ణన్ 16 ఏళ్ల వయసులో తొలిసారి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, భారతీయ జన సంఘ్ సంస్థలతో కలిసి పనిచేశారు. ఆయన 1974లో సంఘ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా కూడా వ్యవహరించారు. ఆ తర్వాత బీజేపీని స్థాపించడంతో దానిలో చేరారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు కోయంబత్తూర్ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ టికెట్‌పై పోటీ చేసి 1.5 లక్షల ఆధిక్యంతో విజయం సాధించారు. రాజకీయ మార్పుల కారణంగా 1999లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆయన 55,000 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఐరాస 58 సెషన్‌లో పాల్గొన్న పార్లమెంటరీ బృందంలో ఆయన సభ్యుడు. 2003 అక్టోబరులో ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించారు. మానవీయ, విపత్తు సహా సమన్వయంపై నాడు మాట్లాడారు. 2004 తర్వాత నుంచి ఆయన తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించలేదు. బీజేపీ తమిళనాడు శాఖకు 2004, 2007లో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. మోదీ సర్కారు 2023లో ఝూర?ండ్? గవర్నర్‌గా నియమించింది. దాదాపు ఏడాదిన్నర అక్కడ పనిచేసిన తర్వాత గతేడాది మార్చిలో తమిళసై సౌందర రాజన్ రాజీనామాతో తెలంగాణ, పుదుచ్చేరి బాధ్యతలను ఆయనకే అప్పగించారు. కానీ, జులైలో ఆయన్ను మహారాష్ట్రకు పూర్తి స్థాయి గవర్నర్‌గా నియమించారు. మిగిలిన రాష్ట్రాల బాధ్యతలను ఇతరులకు అప్పగించారు. హఠాత్తుగా ఆరోగ్య కారణాలను చూపుతూ ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడంతో అధికార ఎన్డీఏ, రాధాకృష్ణన్?ను బరిలోకి దించింది. ఎన్డీఏ పక్షాల మద్దతుతో ఆయన విజయం నల్లేరు మీద నడకలా సాగింది. క్రాస్? ఓటింగ్ కూడా జరగడం గమనార్హం.

## కర్ణాటకలో మళ్లీ 'కులగణన

**సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 మధ్య సర్వే**

**-సిద్ధరామయ్య సంచలన ప్రకటన-**



**టీ మీడియా, సెప్టెంబర్ 12,బెంగళూరు :** కర్ణాటకలో 'కులగణన'గా ప్రసిద్ధిగాంచిన రాష్ట్ర సామాజిక విద్యాసర్వేను చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. 420 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ సర్వేను జూన్ 12న కర్ణాటక మంత్రివర్గం ఆమోదించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 మధ్య సర్వే నిర్వహిస్తామన్న సీఎం పూర్తి శాస్త్రీయంగా దీన్ని పూర్తిచేస్తామని వివరించారు. సర్వేలో మొత్తం 60ప్రశ్నలు ఉంటాయన్న ముఖ్యమంత్రి 7 కోట్లమంది ప్రజల సామాజిక విద్యా పరిస్థితిని అంచనా వేసేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర వెనకబడిన వర్గాల కమిషన్ ఛైర్మన్ మధుసుదన్ నాయక్ నేతృత్వంలో సర్వే చేసి డిసెంబర్‌లోగా రిపోర్టును కమిషన్ ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది. దసరా సెలవుల సమయంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని లక్షా 75 వేలమంది ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొంటారు. ఇందుకు 20 వేల రూపాయలను వారి ఇవ్వనున్నారు. సర్వేలో 325 కోట్లు ఇందుకే కేటాయించారు. 2015లో సోషల్ అండ్ ఎడ్యుకేషన్ సర్వే కోసం కర్ణాటక ప్రభుత్వం 165 కోట్లు ఖర్చుచేసింది. అయితే సర్వే అశాస్త్రీయంగా జరిగిందంటూ ఆధిపత్య వొక్కలిగలు, వీర శైవ లింగాయత్‌లు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొత్త సర్వే కోసం డిమాండ్ చేయడంతో ఆ సర్వేను రద్దు చేశారు. తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ఇతర నేతల ఆదేశాలతో కొత్త సర్వే నిర్వహించేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధమైంది.

**ప్రతి కుటుంబానికి సమాన అవకాశాలను కల్పిస్తాం**

రాజ్యాంగంలో పొందుపరచినట్లుగా, రాష్ట్రంలోని 7 కోట్ల మందికి సామాజిక న్యాయం చేయడానికి, ప్రతి కుటుంబానికి సమాన అవకాశాలను కల్పించడానికి ఈ సర్వే ఒక కీలకమైన అడుగు అని ఆయన చెప్పారు. అదేవిధంగా ఈ సర్వేలో పౌరులు పాల్గొనాలని, సర్వేయర్లు అడిగిన అన్ని ప్రశ్నలకు ప్రజలు నిజాయతీగా సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్ నంబర్ ఉపయోగించి జియో-ట్యాగ్ చేస్తారు. వారికి ఒక ప్రత్యేక గృహ ఐడీ(%ఖఎ×ణ%) కేటాయిస్తారు. ఈ ప్రక్రియ ఇప్పటికే 1.55 లక్షల ఇళ్లకు పూర్తయింది. విద్యుత్ కనెక్షన్ లేని ఇళ్లను కూడా పూర్తిగా సర్వే చేస్తామని సిద్ధరామయ్య చెప్పారు. డేటా సేకరణ ప్రక్రియలో, రేషన్ కార్డులు, ఆధార్ వివరాలను మొబైల్ నంబర్లకు అనుసంధానిస్తారు. సర్వేలో మతం, కులం, విద్యార్హత, సామాజిక పరిస్థితి, ఉపాధి, భూమి యాజమాన్యం వంటి వివరాలకు సంబంధించిన 60 ప్రశ్నలతో కూడిన వివరణాత్మక ప్రశ్నాపత్రం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్వే సమయంలో అందుబాటులో లేని వారికి అలాగే ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు చేశారు. కర్ణాటక రాష్ట్ర కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ చట్టం, 1995లోని సెక్షన్ 11(1)ని ఉటంకిస్తూ, జూన్ 12న కర్ణాటక మంత్రివర్గం కొత్త సర్వేను ఆమోదించింది. ఇది ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జాబితాను సవరించాలని ఆదేశించింది. ఫిర్యాదులను పరిష్కరించడానికి కుల పునః గణనను నిర్వహించాలని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఆదేశాలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

## హైదరాబాద్ నలువైపులా డ్రగ్స్



- **ఇప్పటివరకు 32,546 మంది అరెస్ట్**
- **రాష్ట్రవ్యాప్తంగా నమోదైన 15,847 కేసులు**

**టి మీడియా, సెప్టెంబర్ 12,హైదరాబాద్ బ్యూరో :** మాయదారి మత్తు ఇంటింటా చిచ్చు పెడుతోంది. హాయిగా సాగుతున్న కాపురాలను కుప్పకూల్చుతోంది. చదువుల్లో టాపర్లు, ర్యాంకర్లను కిందకి పడేస్తుంది. కార్పొరేట్ సంస్థల్లో ఉన్నత ఉద్యోగులను బానిసలుగా మార్చుతోంది. హైదరాబాద్? నగరం నలువైపులా వ్యాపిస్తున్న డ్రగ్స్ ఆందోళన కలిగిస్తోంది. మాదక ద్రవ్యాల ఉచ్చులో చిక్కిన తమ వారిని ఏదో విధంగాబయటపడేసి కాపాడమంటూ రోజూ హెచ్?న్యూ, ఈగల్ పోలీసులకు వందలాది ఫోన్?కాల్స్? వస్తున్నాయి. దారికి రాకపోతే వారిని జైల్లో ఉంచైనా మహమ్మారి నుంచి తమవారిని కాపాడాలని బాధిత కుటుంబసభ్యులు ప్రాధేయపడుతున్నారంటూ పోలీసు ఉన్నతాధికారులు అంటున్నారు.

### తెలంగాణ ఈగల్ లెక్కలు

తెలంగాణ ఎలైట్ యాక్షన్? గ్రూప్? ఫర్ డ్రగ్ లా ఎన్?ఫోర్స్?మెంట్ (ఈగల్) ఇప్పటివరకూ రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన 15,847 కేసుల్లో 32,546 మందిని అరెస్ట్ చేశారు. రూ.150 కోట్ల విలువైన డ్రగ్స్?ను స్వాధీనం చేసుకున్నారు. ఈగల్? గణాంకాల ప్రకారం కొనుగోలుదారుల వివరాలు ఇలా ఉన్నాయి.

కారణాలు విన్న అధికారులు షాక్ : ఇప్పటివరకూ కేవలం ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం డ్రగ్స్ వినియోగిస్తున్నారు. అయితే కొత్త ఆనందాన్ని వెతుక్కునేందుకు డ్రగ్స్? రుచిస్తున్నట్లు పోలీసులకు తెలిసింది. తాజాగా పట్టుబడిన 20 మంది వ్యక్తుల్లో 12 మంది శృంగార సామర్థ్యం కోసం గంజాయిని, ఎండీఎంఏను వాడుతున్నామని చెప్పడంతో పోలీసులు ఉలిక్కిపడ్డారు. ఈ విధమైన మత్తు పదార్థాలతో ఇలాంటివి సాధ్యపడవని వైద్యుల ద్వారా వారికి కౌన్సెలింగ్ ఇప్పించాల్సి వచ్చిందని పోలీసు అధికారులు తమ అనుభవాలను వెల్లడించారు.

### వారే అధికం

డేటింగ్?యాప్?లు, వాట్సప్? గ్రూపుల్లో పరిచయాలతో సహజీవనం సాగిస్తున్న జంటల్లో అధికశాతం మాదకద్రవ్యాల అలవాటు ఉన్నవారే ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. హైటెక్? సిటీలో ఇటీవల ఈగల్ బృందం గంజాయి కొనుగోలు చేస్తున్న 100 మందిని అదుపులోనికి తీసుకున్నారు. వారిలో నలుగురు భార్యాభర్తలు కలిసే మత్తు పదార్థాలు తీసుకుంటున్నట్లు గుర్తించారు. డ్రగ్స్ కొనుగోలుదారులపై కేసు నమోదు చేశారు. వారి కౌన్సెలింగ్? కోసం కుటుంబసభ్యులను రప్పించినప్పుడు తమ ఇంట్లోనే డ్రగ్స్ తీసుకునే వ్యక్తులున్నట్లు తెలిసి కన్నీరు పెట్టుకున్నారు. అది ఒక సాకు మాత్రమే : చాలా వరకు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను అలవాటు చేసుకుంటున్న వారు ఒత్తిడిని భరించలేక తరచూ తీసుకుంటున్నామని చెబుతుంటారు. ఇది కేవలం ఒక సాకు మాత్రమే అని నిపుణులు అంటున్నారు. మొదట సిగరెట్, మద్యం తీసుకునే అలవాటు ఉన్నవారు, విలాస జీవితాలను అనుభవించాలనే భావంతో జల్సాల పేరుతో ఎక్కువగా డ్రగ్స్ బారిన పడుతున్నారు.

### ఒక్కసారి తీసుకుంటే ఏం కాదు అని

పబ్? సంస్కృతి, హై ఎండ్ పార్టీలు ఇందుకు ఊతమిస్తున్నాయి. చిన్న సమస్య, ఆందోళన, ఉద్యోగంలో ఒత్తిడి ఇలా సమస్య ఏదైనా డ్రగ్స్?ను రుచి చూసి బానిసలుగా మారుతున్నారు. మరికొంతమంది యువత ఇక్కడ మత్తు పదార్థాలు తీసుకుంటే సులభంగా దొరికిపోతాం అని భావించి శ్రీలంక, థాయ్?లాండ్?లతో పాటు గోవా వంటి తదితర రాష్ట్రాలకు వెళ్తున్నారు. పార్టీల పేరులతో, ఈ ఒక్క సారి తీసుకుంటే ఏం కాదు అని అమాయకులైన మరికొందరిని ఈ మత్తుకు బానిసలుగా మారుస్తున్నారు.

## లెవల్ క్రాసింగ్ గేట్లతొలగింపు కసరత్తు షురూ

**-ప్రత్యామ్నాయంగా రోడ్ అండర్‌పాస్‌లు**



**టీ మీడియా,సెప్టెంబర్12, ఢిల్లీ బ్యూరో :** దేశంలో రైళ్ల రాకపోకలను మరింత సాఫీగా, సురక్షితంగా మార్చాలనే లక్ష్యంతో రైల్వే శాఖ ఉంది. ఇందులో భాగంగా తొలుత ప్రధాన నగరాల్లోని రైల్వే ట్రాక్‌ల చెంతన ఉన్న అన్ని లెవల్ క్రాసింగ్ గేట్లను తొలగించాలని యోచిస్తోంది. దీనికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయమని సంబంధిత అధికార వర్గాలను రైల్వేశాఖ ఆదేశించింది. ప్రధాన నగరాల్లోని రైల్వే లెవల్ క్రాసింగ్ గేట్లను తొలగించి, అక్కడి ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా రోడ్ అండర్‌పాస్‌లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి సిఫారసులు చేయాలని నిర్దేశించింది. ఈ చర్యల ద్వారా లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రమాదాలను ఆపాలని, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని రైల్వే శాఖ భావిస్తోంది.

**గేట్ల తొలగింపులు షురూ**

లెవల్ క్రాసింగ్ గేట్లను తొలగించే కసరత్తును తొలి విడతగా రాజస్థాన్ రాష్ట్రంలో రైల్వేశాఖ ప్రారంభించింది. అక్కడి 3 రైల్వే జోన్ల పరిధిలో ఉన్న అన్ని లెవల్ క్రాసింగ్ గేట్లను తొలగించనున్నారు. వాటి స్థానంలో స్థానిక ట్రాఫిక్ అవసరాలను తీర్చేలా రోడ్ అండర్‌పాస్‌లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించనున్నారు. తదుపరి విడతల్లో దేశంలోని ఇతరత్రా రైల్వే జోన్ల పరిధిలోనూ ఈ పనులను నిర్వహించనున్నారు.

**ఆ ఘోర ప్రమాదంతో అలర్ట్- రైల్వేశాఖ చర్యలివీ**

కొన్ని నెలల క్రితం తమిళనాడులోని ఒక రైల్వే లెవల్ క్రాసింగ్ గేటు వద్ద జరిగిన ఘోర ప్రమాదంతో రైల్వేశాఖ అలర్ట్ మోడ్‌లోకి వచ్చింది. ఆ ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన చోటుచేసుకున్న వెంటనే రైల్వేశాఖ దేశవ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన లెవల్ క్రాసింగ్ గేట్ల తనిఖీలను మొదలుపెట్టింది. లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద వాహనదారులు, రైళ్ల భద్రత కోసం 11 కీలక మార్గదర్శకాలను అమల్లోకి తెచ్చింది. ఈ ఏడాది జులైలోనే వాహన రద్దీ ఎక్కువగా ఉండే లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయించింది. దేశంలోని 'క్లోజ్ టు రోడ్ ట్రాఫిక్' గేట్లను 'ఓపెన్ టు రోడ్ ట్రాఫిక్' గేట్లుగా మార్చే ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలను సమీక్షించాలని రైల్వేశాఖ నిర్ణయించింది. వీలైనంత వేగంగా లెవల్ క్రాసింగ్ గేట్లను రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థతో ఇంటర్ లాకింగ్ చేసే ప్రక్రియను పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. గేట్ల ఇంటర్ లాకింగ్ ప్రక్రియను చేపట్టేందుకు ప్రాతిపదికగా తీసుకునే వాహనాలు, రైళ్ల సంఖ్యను 20వేల యూనిట్ల నుంచి 10వేల యూనిట్లకు తగ్గించారు.

**2 రకాల గేట్లు**

క్లోజ్ టు రోడ్ ట్రాఫిక్' లెవల్ క్రాసింగ్ గేట్లు సాధారణంగా మూసివేసి ఉంటాయి. రోడ్ ట్రాఫిక్ అతిగా ఉన్న అరుదైన సమయాల్లోనే వీటిని కొంతసేపు తెరుస్తారు. ఓపెన్ టు రోడ్ ట్రాఫిక్' లెవల్ క్రాసింగ్ గేట్ల నుంచి నిత్యం వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. రైళ్లు వచ్చిన సమయాల్లోనే వీటిని మూసివేస్తారు.